# సుహృద్వాక్యము



శ్రీ కేకలతూరి క్రిష్ణయ్య ఒక సాదాసీదా కుటుంబంలో పుట్టి, పాఠశాల చదువుతోనే జీవనయానాన్ని ప్రారంభించి స్వయంకృషితో, ఆత్మ విశ్వాసంతో, ధైర్య సాహసాలతో ఎదిగిన ఒక మహావ్యక్తి - ఒక విలక్షణమైన శక్తి. ఆయన జీవనయానం ఒక అద్భుతమైన గాథ. ఎన్నో కార్యక్షేత్రాలలో ప్రవేశించి కాకలు దీరిన యోధుడుగా విజయ కేతనాలను రెపరెపలాడించి, వానప్రస్థాశ్రమంలో ప్రవేశించి, కలంపట్టి కలకాలం నిలువదగ్గ రచనలను లోకానికి అందిస్తూ సహజ పాండిత్యంతో గొప్ప రచయితగా రూపొందించిన సాహిత్యశిల్పి కేకలతూరి క్రిష్ణయ్య.

ఆయన రచనలు ఒకటా, రెండా; తెలుగా, ఇంగ్లీషా; సార్వత్రిక ఇతివృత్తమా సాంకేతిక సామాగ్రియా; అన్నిటినీ తన అభిమాన ఇతివృత్తాలుగా తీసుకొని, తన అనుభవాన్ని రంగరించి చక్కని రచనలు చేస్తున్న శ్రీ క్రిష్ణయ్య ఇప్పుడు మానవులు మనస్తత్వాలు అన్న ఒక మంచి రచనను మన ముందుంచారు. విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి, అనేకానేక శాస్త్రజ్ఞులైన రచయితల భావాలను అవగతం చేసుకొని, ప్రతిపాదించగల్గిన విషయాలను తర్కబద్ధంగా ప్రతిపాదిస్తూ ఈ మనోవిజ్ఞాన శాస్త్రాన్ని రచించి మనకందించారు.

ఆలోచించే విధానానికి అంకురార్పణ, పిల్లల్ని ఎలా పెంచాలి. సహజదృష్టి, మానసిక ఆరోగ్యం, మనస్తత్వ వైద్యాలయం, ప్రేరణ, స్పందన, శరీరంలో రసాయనిక మార్పులు, ఆలోచనలలో అపసవ్యత, మానసిక వత్తిడులు, దురభిమానం, మతిమరుపు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, ధ్యేయ సాధన వివాహ బంధాలు, దైవాన్వేషణ, దోష మనస్తత్వం, బిడియస్తులు, సిగ్గరులు వగైరా 159 శీర్షికలతో విస్తృతమైన కాన్వాసు ఏర్పరుచుకొని శ్రీ క్రిష్ణయ్య ఈ అద్భుతమైన గ్రంథాన్ని రూపొందించారు.

ఇదివరలో వీరు రాసిన పుస్తకాలు పాఠకుల ఆదరణ పొందాయి. అట్లాగే ఈ విజ్ఞాన శాస్త్ర గ్రంథం కూడా పాఠకులను మెప్పించి జనజీవన విధానానికి ఒక దిక్సూచిగా నిలుస్తుంది. జీవిత సాఫల్యానికి పాటించవలసిన నియమాలు - అన్న పరిచ్ఛేదంలో శ్రీ క్రిష్ణయ్య రచన. గ్రంథ సారాన్ని చిప్పల్ల చేసి మనకందిస్తుంది. ఇందులోనే కేకలతూరి క్రిష్ణయ్య చెప్పిన వాక్యం“ఇతరులు మనకు చేసిన పని ఏది నచ్చదో అది మనం ఇతరులకు చేయరాదు”.

అవి మానవులు పాటించవలసిన జీవిత ధర్మాలలో శిఖరాయమానమైనవి. ఇంత అద్భుతమైన, అమూల్యమైన, విజ్ఞాన శాస్త్ర సంబంధమైన పరిశోధనాత్మకమైన సాంఘిక సంబంధమైన విలువలు కలిగిన రచన చేసిన శ్రీ క్రిష్ణయ్యకు అభినందనలు.

గ్రంథంలో ప్రతి పుట క్రింది భాగంలో నీతి వాక్యాలు మానవ జీవిత సంబంధమైన విలువలను ప్రతిపాదించే అమూల్యమైన భావాలు చేర్చి గ్రంథానికి విలువ చేకూర్చారు శ్రీ క్రిష్ణయ్య గారు.

పాఠకలోకం శ్రీ క్రిష్ణయ్య గారి ఇతర రచనల్లాగానే ఈ రచననూ స్వాగతిస్తారన్న గట్టి విశ్వాసం నాకున్నది.

**- ఆచార్య పి.వి. అరుణాచలం**

ఉప కులపతి

ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

తిరుపతి

23-01-2016

Professor PV Arunachalam
Founder Vice Chancellor, Darvidian University, Kuppam Andhra Pradesh
Former President, Indian Mathematical Society
Former Professor of Mathemetics, S.V. University
Formerly Visiting Professor, University of Florida, Gainesville, USA
Former Fulbright Scholar, University of Wisconsin, Madison, USA.

# అభిప్రాయం



మానవులు - మనస్తత్వాలు పుస్తకం పూర్తిగా చదివిన తరువాత ఒక వ్యక్తి తన అనుభవమును ఇతరులకు పంచాలనే దూరదృష్టి, సామాజిక దృష్టి, విషయాన్ని తేలికగా కథన రూపంలో అందజేసే నైపుణ్యత చక్కగా ఉన్నది. ఒక వ్యక్తి అనుభవాన్ని ఆధారంగా తీసుకొని సమాజంలో నిత్య జీవితంలో వాస్తవంగా ఎదుర్కొన్న సమస్యలు - పరిష్కారమార్గాలు, సాధించిన లక్ష్యాలు పాఠకులకు మంచి ఉత్తేజాన్ని, సృజనాత్మ కతను అందివ్వగలనని ఇందులోని పాత్రల ద్వారా నిరూపిం చారు. శంకరయ్య విద్యార్థి జీవనం, పాఠశాల వాతావరణం, ఆనాటి విద్యా విధానం నేటి తరానికి మార్గదర్శకం. కుటుంబంలో జరిగే సమస్యలు, తద్వారా అన్నీ పొందిన వెలితిగా కలిగి మానసిక అసంతృప్తి ప్రతి కుటుంబంలోను కనిపిస్తుంది. పలు కథల ద్వారా విషయ అవగాహన చక్కగా వ్యక్త పరిచారు. ఆ కథలు మంచి నైతిక విలువలు, మానవ సంబంధాలు, చక్కగా అవగాహన కల్గిస్తాయి. నీతిని పెంపొందిస్తాయి. ఈ పుస్తకం మనో విజ్ఞానానికి సంబంధిం చినది కానీ శాస్త్రాన్ని మాత్రమే కుమ్మరించకుండా ఉదాహరణల ద్వారా చక్కగా అందించారు పాఠకులకు అవగాహన కలిగిస్తుంది. పలు జీవితానుభవాలు ప్రతి కుటుంబ జీవనానికి ఉపకరిస్తాయి. కుటుంబ సహజీవనానికి, లౌక్యంగా, హాయిగా సమా జంలో మెలగడానికి తోడ్పడతాయి. ఈ పుస్తకం సమీక్షకు పంపినందుకు కృతజ్ఞతలు నాకున్న ఉపాధ్యాయ నేపథ్యం ద్వారా ఈ చిన్న అభిప్రాయం వ్యక్త పరిచాను. “చదువుకున్న డిగ్రీలకన్నా అనుభవం గొప్పది. అందుకు ఉదాహరణ ఈ పుస్తకం”. ఈ పుస్తకం ప్రచురించి పదుగురికి ఉపకరించి, సమతౌల్య మూర్తిమత్వ వికాసానికీ, ఉపకరించాలని తద్వారా మీ ఆశయం-లక్ష్యం నెరవేరాలని ఆకాంక్షిస్తు న్నాను.

**- డా॥ ముత్తు యతిరాజులు**

ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ శిక్షణా సంస్థ (మ)

తేది 13-01-2016 రాయపేట, చెన్నయ్ - 14